విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



చెన్నై తరలిస్తున్న గంజాయి ముఠా గుట్టు రట్టు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చెన్నై తరలిస్తున్న గంజాయి సరఫరా మూలాలను సైతం నెల్లూరు పోలీసులు ఛేధించారు. మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎస్ఇబి జాయింట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మి ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రవాణాపై ప్రత్యేకనిఘా పెట్టామని3,40,000విలువ చేసే10 కేజీల డ్రై గంజాయి, ఒక కేజీ లిక్విడ్ గంజాయి 12 లక్షలు విలువ చేసే ఒక కారు సీజ్ చేసి ఇద్దరు యువతులు, ముగ్గురు యువకులు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశామన్నారు. ఐదుగురు రూపనపూడి నేతాజీ,వెల్మల్ నాగేశ్వరరావు,గోలోరి కుమారి, వంతల చిన్నారి, రాజశేఖరన్ రాజేష్ గా గుర్తించి అరెస్టు చేశామని తెలిపారు. ఈ కేసులోని మొదటి నిందితుడు నేతాజీ బీబీఎం చదివి విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి అక్రమ మార్గంలో డబ్బు సంపాదన కోసం ఏజెన్సీ ప్రాంతాల నుండి గంజాయి కొనుగోలు చేసి చెన్నై లోని కొంతమంది వ్యక్తులకు అధిక రేటుకు అమ్ముతూ ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకు డబ్బు ఆశ చూపించి వారిని ట్రాన్స్‌పోర్టుకి ఉపయోగించి రవాణా చేస్తున్నాడు. ఐదవ నిందితుడు రాజేష్ ఎంఇ చదివి స్టార్టప్ కంపెనీ నిర్వహిస్తూ గంజాయి తాగుతూ, వ్యసనాలకు బానిసై వారి స్నేహితులకు కూడా గంజాయి సరఫరా చేస్తున్నాడని తెలిపారు. ఈ కేసును ఛేధించుటలో ప్రతిభకనబరించిన సెబ్ సిబ్బందిని ఎస్పి విజయ రావు అభినందించారు.

ప్రశాంతంగా కళుగోలమ్మ గ్రామోత్సవం

విశాలాంధ్ర - కావలి :సంక్రాంతి వేడుక సందర్భంగా కావలి గ్రామ దేవత కళుగోలశాంభవి గ్రామో త్సవం ప్రశాం తంగా విజయవంతం కావడం పట్ల ఆలయ ధర్మకర్తల కుటుంబ ప్రతినిధి కసవ రాజు కృష్ణ మోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఆలయంలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలకు గతంలో ఎన్నడూ లేనివిధంగా భక్తులు భారీగా తరలివచ్చారని, అయినప్పటికీ ఆలయంలో ఉత్సవ నిర్వాహకులు, అర్చకులు, అమ్మవారి భక్తుల సేవలతో, పోలీసు శాఖ ఏర్పాటు చేసిన భారీ బందోబస్తు తో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల కృష్ణమోహన్ ఆనందం వ్యక్తం చేశారు. భక్తులు పండుగ నాడు ఉదయం నుంచి రాత్రి పదకొండు వరకు అమ్మ వారి దర్శనం కోసం తరలిరావడం ఆమె మహాత్యం ను చాటినట్లయిందని అన్నారు. అందరి సహకారంతో భవిష్యత్తు ఆలయ ఉత్సవాలు ఇదే రీతిలో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించుకోవాలని, కళుగోళమ్మ మహత్యం చాటాలని కృష్ణ మోహన్ కోరుతూ ఆలయ ధర్మకర్తల ప్రతినిధి గా కసవరాజు కుటుంబం తరఫున ధన్యవాదాలు తెలిపారు.

రామిశెట్టిని సత్కరించిన స్నేహ యూత్

విశాలాంధ్ర - కావలి : స్నేహ యూత్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని కలుగోళ శాంభవి దేవి ఆలయం సమీపంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త రామిశెట్టి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు. ఆయనను స్నేహ యూత్ ఫౌండేషన్ బాధ్యులు ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం స్నేహ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి రోజు రాత్రి వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతూ ఉంటుంది. ఈ కార్యక్రమంలో పలువురిని సత్కరించడం జరుగుతుంది. ఇందులో భాగంగా రామిశెట్టిని సత్కరించారు.

బిఎస్ఆర్.కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర- నెల్లూరు : ప్రజా వైద్యులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ బి.సుందర్ రామిరెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటు కోసం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక బి.ఎస్సా.ర్. సెంటర్ వద్ద అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల వారు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారందరూ కలసి స్థానిక హిల్ రోడ్డు నకు, బస్టాండ్ వైపు పోవు రోడ్డునకు కార్నర్ లో గల స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసేం దుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, పలు పార్టీల నాయకులు చల్లా రవికుమార్ రెడ్డి, డేవిడ్ రాజు, నాగులపాటి ప్రతాప్ రెడ్డి, దావా పెంచలరావు, ముజ్జు, సూరా భాస్కర్ రెడ్డి, సత్యం ఉన్నారు.

కేంద్ర రక్షణశాఖ సలహాదారు సతీష్ రెడ్డిని కలసిన ఎంపీపీ కేతా

విశాలాంధ్ర- నెల్లూరు : కేంద్ర రక్షణ శాఖ సలాహాదారు, ప్రముఖ శాస్త్రవేత్త గుండ్రా సతీష్ రెడ్డిని ఆత్మకూరు మండలం మహిమలూరు గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు. సంక్రాంతి సందర్భంగా సతీష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి మహిమలూరులోని సాయిబాబా మందిరంతో పాటు పలు దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డితో పాటు సంగం సీఐ రవినాయక్, వైఎస్సార్సీపీ నాయకులు సానా వేణుగోపాల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - నెల్లూరు : ఏలూరుపాడు పంచాయితీ పరిధిలో గల ఎస్టీ కాలనీలలో చీరలను స్థానిక సర్పంచ్ స్వర్ణా చెన్నమ్మ ఆదివారం పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏలూరుపాడు ఎస్టీ కాలనీలో , శాంతినగర్ ఎస్టీ కాలనీలో పేదలకు చీరలను సర్పంచ్ పంపిణీ చేశారు. తమ పంచాయితీ పరిధిలో ఉన్న పేదలకు ఏదన్నా చేయాలన్నా సంకల్పంతో రెండు ఎస్టీ కాలనీలలో చీరలు పంపిణీ చేశామని ఆమె అన్నారు. గ్రామ అభివృద్ధి, సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడు ముందుండే సర్పంచ్ పై స్థానికప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో స్వర్ణ కొండయ్య ,దేవన బోయిన కృష్ణమూర్తి, నల్లావుల కోటిలింగం, సర్పంచ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శానం కృష్ణ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : సంక్రాంతి పండుగ పురస్కరిం చుకొని ఉపాధ్యాయుడు శానం కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని 18 వార్డు నందు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సంక్రాంతి సంబరాలలో రామిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, పారిశ్రామిక వేత్త రామిశెట్టి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న 500 మంది పేదలకు రామిశెట్టి సుబ్బారావు చేతుల మీదగా చీరలు పంపిణీ చేశారు. అందరికీ బిర్యానీ వడ్డించారు. అనంతరం రామిశెట్టి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరి పండుగ అన్నారు. ఇలాంటి సంక్రాంతి పండుగను పురష్కరించుకొని గత 10 సంవత్సరాలుగా పేదలకు సేవా కార్యాక్రమాలు చేయటం అభినందనీయం అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరన్ని సేవలం దించి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మెతుకు రాజేశ్వరి, సుంకర నరసింహారావు, స్థానికులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 22 వ వార్డు వెంగళ రావు నగర్ నవ వికాస్ సెంటర్ నందు సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పిల్లలకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో సుమారు 100 మందికి పైబడి మహిళలు పాల్గొన్నారు. ప్రధమ బహుమతి దాసరి నిత్య, ద్వితీయ బహుమతి కందేపి వెంకటలక్ష్మి ప్రమీల, తృతీయ బహుమతి పసుపులేటి వెంకటలక్ష్మి, గెలుపొందారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు కే.రాజ రాజేశ్వరి, కే.పద్మావతి, కవిత, వ్యవహరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కావలి పట్టణ కార్యదర్శి పెంచల నరసింహం మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా 22వ వార్డు వెంగళరావునగర్ లో పిల్లలకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని దీంతో మహిళల్లో చైతన్యం, ఐక్యత పెరుగుతుందని అన్నారు. అంతేకాకుండా అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక చేసిన వాగ్దానాలు అమలు చేయకుండా కాలయాపన చేయడం ఈ ప్రభుత్వాలకు తగదని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు పరుగు పందెం, కుర్చీల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు పసుపులేటి తిరుపాలు, భోగి శెట్టి వెంకటేశ్వర్లు, భోగిశెట్టి కిష్టయ్య, చెన్నయ్య, సిఐటియు కావలి పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు కోటేశ్వరావు, పసుపులేటి శ్రీనివాసులు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులకు సంక్రాంతి కానుక

విశాలాంధ్ర-నెల్లూరు : ఆత్మకూరు నియోజకవర్గ ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా కొందరు ప్రైవేట్ ఉపాధ్యాయులకు సంక్రాంతి కానుకలను ఆ సంఘం గౌరవాధ్యక్షుడు స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం సలహాదారుడు లక్కు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుందరికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డితో మాట్లాడి 10 అంకణాల స్థలాన్ని కూడా అందచేసేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి గాడి సుధాకర్, నెహెమియా పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరాలపై దాడులు
ఐదు కోళ్లు, ఏడుగురు పట్టివేత

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని పంగిలి గ్రామ అటవీ ప్రాంతంలో కోడి పందేల స్థావరాలపై ఎస్ఐ క్రాంతి కుమార్ సిబ్బందితో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు పంగిలి అటవీ ప్రాంతంలో కోడిపందేలు జరుగుతున్నాయన్న సమాచా రంతో సిబ్బందితో దాడులు నిర్వహించగా ఏడుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 2,500 రూపాయలు నగదు , ఐదు పందెం కోళ్లు స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించామని ఎస్.ఐ క్రాంతి కుమార్ తెలిపారు.

వైభవంగా వేణుగోపాల స్వామి తెప్పోత్సవం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామ నడిబొడ్డులో ఉన్న కోనేరు ను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్ప పై ఉభయ దేవేరుల తో పూలాలంకృతుడు అయిన స్వమివారు చిరు మందహసం తో చూప రులకు నేత్రానందం కలిగిస్తూ కోనేరు లో పదకొండు పర్యాయాలు ప్రదక్షిణ చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. భక్తుల సంఖ్య పెరుగుతోందని గమనించన ఆలయ అధికారులు, పోలీసు వారు సంయుక్తంగా భద్రత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా కోనేరు నిండా నీరు ఉండటం తో చుట్టు కర్రలతో బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

శ్రీ పెనుశిల లక్ష్మినరసింహ స్వామి స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం లోని పెనుశిల లక్ష్మినరసింస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్ష త్రం సందర్భంగా సోమవారం ఉ దయం 5గంటలకు మూల మూ ర్తికి అభిషేకం, చందనా లంకారం ప్రత్యేక పుష్పల క్కరణలో స్వా మివారిని భక్తులు దర్శించుకున్నారు. తదుపరి నృసింహహోమం, కళ్యాణం,బంగారు గరుడ సేవ, ఆ స్థానం కార్యక్రమాలు ప్రధాన అర్చకులు సీతా రామయ్య స్వా మి,పెంచల పెంచలయ్య స్వామి, అర్చకులు శశి స్వామి, నాగరా జు స్వామి, త్రినాథ్ స్వా మి,వినోద్ స్వామి, నాగరాజు స్వామి, మల్లికార్జున స్వామి, మధుస్వామి, సాయిస్వామి, వర్ధన్ స్వామి తది తర ఆర్చకుల వేదమంత్రాల నడుమ నిర్వహించారు. సాయంత్రం బంగారు గరుడ సేవ, అంగ రంగ వైభవం గా స్వామి వారి నక్షత్రం స్వా తి నక్షత్ర వేడుకలు వైభవంగా జరిగింది. ఆల య అధికారులు, సిబ్బంది లక్ష్మీ నారాయణ, సారధి, పెంచల స్వామి,పెంచాలరెడ్డి, కళ్యాణ్,నారాయణ,తదితర అధికారులు, సిబ్బందితో నిరహించారు.

తీర ప్రాంత మత్స్యకార నేత దాతృత్వం

విశాలాంధ్ర- కోవూరు: సాటి మత్స్య కారులు బాగుండాలని లక్ష్యంతో చాకిచర్ల పెద్దపాలెంలో భారీ ఎత్తున తిరునాళ్ల ను గ్రామ కాపులు పెద్దలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయి క్రీడలు జరిగింది. ఈ సందర్భంగా మొదటి గా విజయం సాధించిన క్రీడల కు అవుల వాసు సొంత నిధులు తో 40వేల రూపాయలు నగదును, , విజేత లకు కప్పులను అందచేసి తాను దాతృత్వాన్ని చాటుకున్నారు. తాను చేస్తున్న అక్వా వ్యాపారంలో వస్తున్న కొద్ది పాటి ఆదాయాన్ని సాటి మత్స్య కారులకు ఇవ్వడం పట్ల మత్స్య కారులు ఆయనకు హర్షం వ్యక్తం చేశారు. తొలుత కరోనా లో ఇబ్బంది పడుతున్న మత్స్య కారులు గ్రామాల్లో కూరగాయలు, నిత్యాఅవసరపల సరుకులు వేలాది మందికి పంపిణీ చేసి వారి గుండెల్లో చిరస్మరనీయుడుగా నిలిచి పోయిన వాసుకు తీర ప్రాంతం మత్స్య కారులు వాసు పట్ల చూపించు ఆదరణ ఎనలేనిదని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో క్రీడ విజేతలు, గ్రామ పెద్దలు కాపులు తదితరులు పాల్గొన్నారు, కోవూరు నియోజకవర్గం కు చెందిన వాసు అయిన ప్పటికీ, వితరణ చెయ్యడం గొప్ప పరిణామని పలువురు కొని యాడారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- అనుమ సముద్రం పేట: ఏఎస్ పేట మండలంలో సం క్రాం తి పండుగను ప్రజ లు భక్తిశ్రద్ధ లతో ఘనంగా జరుపు కున్నారు. హిందువు లకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన సంక్రాంతి గత నెల రోజుల నుంచే పల్లెల్లోపండగ వాతావరణం నెలకొం ది. పండగ నెల ప్రారంభం నుంచి ప్రజలు ఇళ్లను శుభ్రం చేయడం, వస్తువులను శుభ్రం చేయడం ,పాత ఇళ్లకు రంగులు వేయడం తదితర పనులు చేపట్టి పూర్తి చేసుకున్నారు. పెద్ద పండుగ రోజు పెద్దలకు నూతన వస్త్రాలు పెట్టుకొని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పిండి వంటలు తయారు చేసి ఇళ్లకు వచ్చిన హరిదాసులు, గంగిరెద్దులవారు బిక్షాటన చేసేవారికి పిండి వంటలు పంచిపెట్టారు. కనుమ పండుగను సైతం ప్రజలు ఘనంగా నిర్వహించారు. కనుమ రోజున పొలాల్లో చీడపీడ లు తొలగించేందుకు సీత కుండలు పెట్టడం చేశారు. పశువులకు రంగులు పూశారు. మహిళలు రంగవల్లులు వేసి సంబరాలు జరుపు కున్నారు. పురుషులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పండుగ రోజు కొత్త దుస్తులు ధరించి సంబరాలు జరుపుకున్నారు. ఆలయాల్లో పూజలు చేశారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి
వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విద్యార్థి దశ నుంచే క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని వైసీపీ సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచిం చారు. ఇటీవల నిర్వహిం చిన క్రికెట్ టోర్న మెంటులో విజేతలకు సోమవారం సాయంత్రం నెల్లూరు రూరల్ లోని బుజ బుజ నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువతకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతిగా 10,000 ,ద్వితీయ బహుమతిగా 5000 రూపాయ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, రాము, నరేష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్ పడారుపల్లిలో కబడ్డీ, ముగ్గుల పోటీల విజేతలకు వైసీపీ రాష్ట్ర సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సోమవారం బహుమతులను అందజేశారు.ఇటీవల సంక్రాంతి సందర్భంగా ఈ పోటీల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసరెడ్డి,పాతపాటి ప్రభాకర్ రెడ్డి,23వ డివిజన్ ఇంఛార్జ్ మొయిల్లా సురేష్ రెడ్డి, 21వ డివిజన్ అధ్యక్షులు చేముదుగుంట కేశవులు పాల్గొన్నారు.

రంగనాథ స్వామి ఆలయంలో కనుమ పండుగ సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రంగనాయకులపేట, నెల్లూరులో కనుమ పండుగ సందర్భంగా ఉదయం 6.30గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారికి పేట ఉత్సవం జరిగింది. అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి పెద్ద శేష వాహనం పై కనుమ పార్వేట ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దేవస్థాన చైర్మెన్ ఇలపాక శివకుమార్ ఆచారి , ధర్మకర్త మండలి సభ్యులు మిరియాల శివకామి చందులూరు రమేష్ రమాదేవి తుమ్మగుంట, గండవరపు శ్రీహరి రెడ్డి టి.వి.నరసింహాచార్యులుకె. జగన్నాదాచార్యులు, ఎక్స్-అఫీషియో మెంబర్, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పత్రికా రంగంలో విశాలాంధ్రకు విశిష్ట స్థానం

విశాలాంధ్ర -బిట్రగుంట: పత్రికా రంగంలో విశాలాంధ్ర కు ఒక విశిష్ట స్థానం ఉందని 1952 నుండి సుదీర్ఘకాలంగా పత్రికా రంగంలో నిలదొక్కుకోవడం అంటే చిన్న విషయం కాదని సర్పంచ్ గండూరి మంజుల సోమవారం తమ కార్యాలయంలో అన్నారు . విశాలాంధ్ర 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆమె తమ కార్యాలయ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతికత ఎంతో అభివృద్ధి చెంది ఎన్నో యూట్యూబ్ చానల్స్ పనిచేస్తున్న ప్రస్తుత తరుణంలో విశాలాంధ్ర పత్రిక కొనసాగడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు వైసీపీ నాయకుడు గండూరి శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పేకాటరాయుళ్లపై మెరుపు దాడి

విశాలాంధ్ర -కొండాపురం: మండలం లోని వడ్డిపాలెం బ్రాహ్మణపల్లి రహస్య పేకాట స్థావరాలపై ఎస్సై ఖాజావలి మెరుపు దాడులు నిర్వహించారు, సోమవారం బ్రాహ్మణపల్లిలో ఈదాడులలో భాగంగా పేకాట రాయుళ్లపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించగా 11 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న 7100 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. సాయిపేట గ్రామంలో కోడిపందేల స్థావరాలపై పోలీసులు దాడులు కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను, రెండు కోళ్లను పోలీసుసిబ్బంది పట్టుకున్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి
ఇంటూరి నాగేశ్వరరావు దివి శివరాం

విశాలాంధ్ర- నెల్లూరు: కందుకూరు పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణమండపం నందు సోమవారం పత్రికా సమావేశం నిర్వహించిన కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ నెల 18 వ తేదీ బుధవారం టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 27 వ వర్ధంతి సందర్భంగా, పట్టణం లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు నివాళులర్పించిన అనంతరం శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో ఉదయం 10.30 గంటలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగు లెజండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం, వర్ధంతి సభ నిర్వహించబడునని అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు,కార్యకర్తలు, నందమూరి అభిమానులు యువకులు ఈ మహా రక్తదాన కార్యక్రమంలో విరివిగా పాల్గొని, రక్తదానం చేసి వర్ధంతి సభను జయప్రదం చేయాలని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగు మహా రక్తదాన శిబిరాన్ని, వర్ధంతి సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామమల్లేశ్వరరావు, కందుకూరు మండల టీడీపీ అధ్యక్షులు నార్నే రోశయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నెల్లూరు పార్లమెంట్ అధికారి ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిది షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా తెలుగుదేశం పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, నెల్లూరు పార్లమెంట్ మహిళ అధికారి ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, నాయకులు వడ్డేళ్ల రవిచంద్ర, పసుపులేటి శ్రీను, భవనాసి వెంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్ సదాక్షి, మనికే మాల్యాద్రి రావిపాటి సరిత, కంసాని మయూరి, హారిక, దాక్షాయిని పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన బీవీ రాఘవులు

విశాలాంధ్ర-వల్లివేటిపాలెం : సంక్రాంతి పండుగ సందర్భంగా నలదలపూరు యువతఆధ్వర్యంలో సంక్రాంతి రోజున కందుకూరు తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి నర్సింగరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో యువతీ, యువకుల మధ్య ఐక్యతను పెంపొందిం చేందుకు ఈ ఆటల పోటీలు దోహద పడాలని ఆకర్షించారు.ప్రతి సంవత్సరం సాంప్రదాయబద్ధంగా ఈగ్రామంలో యువతకలసి కట్టుగా నిర్వహిం చడం సంతోష దాయకమన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో కందుకూరు టౌన్ జట్టు విన్నర్స్ గా గెలుపొంది రూ.17,000 దక్కించుకుంది. నలదలపూరు యువత జట్టు రన్నర్స్ గా రూ. 11,116 సాధించింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పొన్నగంటి రామయ్య ,మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు, యువత తరఫున శ్రీహరి పాల్గొన్నారు.

ఆటల పోటీల విజేతలకు బహుమతలు అందజేత

విశాలాంధ్ర- కోవూరు: కోవూ రు లోని తూర్పు అరుంధతీయ వాడలో వైసీపీ మండలం యువ జన అధ్యక్షులు, మల్ల వరపు చిరం జీవి ఆధ్వర్యంలో చిన్నా రులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సంద ర్భం గా రాష్ట్ర వ్యవసాయం సలహా మండలి సభ్యులు, దొడ్డంరెడ్డి నిరంజన బాబు రెడ్డి చేతులు మీదుగా విజేత లకు బహుమతులను అంద చేశారు. రంగవల్లి విజేతలకు కూడ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీశ్రీలత, ప్రసాద్, ఎంపీటీసీ వేణు బీసీ సెల్ అధ్యక్షులు కేతా మల్లి కార్జున్,తదితరులు అంజనరావు, రమేష్, శీను, బ్రాహ్మయ్య అజిత్ పాల్గొన్నారు.

కాలనీ ఇళ్ల మధ్యలో వున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి
పంగిలి పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర- రాపూరు: పంగిలి గ్రామంలో గతంలో ప్రభు త్వం మంజూ రు చేసిన కాలనీ ఇండ్ల మధ్యలో వున్న ప్రభుత్వ భూమి ని కాలనీ వాసులు అక్ర మించి అనుభవిస్తూ కొందరు కాలనీ వాసు లు వారు స్వాధీ నం లో అనుభవిస్తున్నా భూమినే కాకుండా ఇతరు ల స్వాధీనం లో భూమిపై కూడా దౌర్జన్యం చేస్తూ దాడి చేస్తున్నారని దీనిపై తహశీల్దారు, పోలీ స్టేషన్ లో కూడా ఫిర్యాదులు చేశామని, ప్రభుత్వ భూమి కోసం గందరో గోళం నెలకొందని ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వం జారీ చేసిన కా లని ఇళ్ల యాజమానులు వారి పరిధికి సంబంధించి ఇంటి పన్ను లు చెల్లించి వున్నారో పరిశీ లించి, మిగిలిన స్థలాలను పంచాయతీ స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టి, ఇళ్లు లేని నిరుపేదలకు అందేలా చూడాలని కార్యదర్శికి ప్రజలు విజ్ఞప్తి చేశారు.

సర్పంచ్ చొరవతో చేతి పంపునకు మరమ్మతులు

విశాలాంధ్ర- బిట్రగుంట :ఎంతో కాలంగా పాడైపోయి శ్మశానానికి వచ్చే వారికి తీవ్ర అసౌకర్యంగా ఉన్న చేతి పంపు సర్పంచ్ గండూరు మంజుల చొరవతో ఎట్టకేలకు మర మ్మ తులకు నోచుకుంది. విశ్వనాథ రావుపేట మేజర్ పంచాయతీలోని హిందూ స్మశాన వాటిక లోని బోరు పాడైపోయి దహన సంస్కారాలు నిర్వహించేవారు. భూస్థాపన కార్యక్రమాలకు వచ్చే వారికి నీళ్లు లేక తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. సమీపంలో నివాస గృహాలు కూడా లేక పోవడంతో నీళ్ల కోసం ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొందన్నారు. స్థానికుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ సోమవారం వైసీపీ నాయకుడు గండూరి శ్రీనివాసులు ద్వారా మెకానిక్ ని పిలిపించి వెంటనే మరమ్మతులు చేయించారన్నారు. దీంతో స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

గిరిజన మహిళా సర్పంచ్‌ను వేధింపులకు గురి చేసిన వారిని వెంటనే అరెస్టుచేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అప్పారావుపాళెం గిరిజన మహిళా సర్పంచ్ ను వేధింపులకు గురి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి ఎంపిపి, ఎంపిడివోలను కూడా నిందిలుగా చేర్చాలి ఏపీ యానాదుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం సర్పంచ్ సోమా కుమారిని అప్పారావుపాళెం లోని ఆమె నివాసంలో యానాదుల సంక్షేమ సంఘం బృందం ఆమెను సోమవారం పరామర్శించింది. ఆమెను స్థానిక నాయకులు, కొందరు అధికారులు వేధింపులకు గురి చేస్తూ, కనీసం కుర్చీ కూడా ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారన్నారు. దీనిపై సర్పంచ్ ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎంపిపి, ఎంపిడివోలను తప్పించి కేసు నమోదు చేశారు. దీన్ని యానాదుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. దీనిపై కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవూరు సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పుత్తూరు శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులు చెంబేటి ఉష, ఇండ్ల రమ్య, యానాది గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మల్లిక ఇందిర, మల్లిక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సిటీ పరిధిలోని 15వ డివిజన్ బాలాజీ నగర్ మస్జీద్ సెంటర్ లో సంక్రాంతి సందర్భం గా వైసీపీ మైనార్టీ అధ్యక్షులు షేక్ షమీమ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పోటీలకు హాజరై రంగవల్లులను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి వైసీపీ యువ నేత ఆనం రంగమయూర్ రెడ్డి , షేక్ ఖాజావలి మాజీ నుడా డైరెక్టర్, డివిజన్ కార్పొరేటర్ గణేశం వెంకటేశ్వర్లు రెడ్డి, దేవరాల సుబ్రహ్మణ్యం మాజీ మార్కెటింగ్ చైర్మన్,సువర్ణ కుమారి సుగుణమ్మ, ఆలియా, సమాధి శ్రీనివాస యాదవ్ బిసి జిల్లా అధ్యక్షులు హాజరై గెలు పొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వంభరా ట్రస్ట్ వారి క్యాలెండర్ ఆవిష్కరించారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యతనివ్వాలి
వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నామని వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భం గా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మొపూరు లో సోమవారం సాయంత్రం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో యువతకు 500 క్రీడా కిట్లను పంపిణీ చేశామన్నారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయటమే తమలక్ష్య మన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నియో జకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుంటే మరోవైపు పనీపాటా లేని వారు శుభకార్యానికి వచ్చిన, చావు కొచ్చిన ముగ్గుల పోటీలకు వచ్చిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేరు జపం చేస్తున్నారని విమర్శిం చారు. బాధ్యతారహిత విమర్శలు పట్టించుకోమనన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నెల్లూరు రూరల్ అభివృద్ధి తమకు ముఖ్యమన్నారు. నెల్లూరు రూరల్ ప్రజల్లోనే నిరంతరం తాము ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ.డైరెక్టర్ శేఖర్ సర్పంచ్ పోలయ్య, ఎంపీటీసీ రాపూర్ చెంచమ్మ వైస్ సర్పంచ్ పాల్గొన్నారు.

రెడ్డి కమ్యూనిటీ హెల్ప్ లైన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని పేర్నాటి గార్డెన్స్ లో సో మవారంరెడ్డి కమ్యూనిటీ హెల్ప్ లైన్ 2023 క్యాలెండర్‌ను వైసిపి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ హెల్ప్ లైన్ అధ్యక్షులు డా.బి.వి. రెడ్డి, కోశాధికారి జలదంకి మదన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు కేత అమర్నాథ్ రెడ్డి, మునీంద్ర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మహేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, మురళీ మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,బుజ్జిరెడ్డి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

స్వగ్రామంలో మంత్రి సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- మనుబోలు: రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదివారం సంక్రాంతి పండుగను తమ స్వగ్రామం తోడేరులో గ్రామస్తులు, స్థానికులు, కార్యకర్తలతో కలిసి జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామం తోడేరుకు విచ్చేసిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, తమ ఆనందాన్ని పంచుకున్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తన స్వగ్రామం తోడేరు వీధులలో కలియ తిరిగి, తన తండ్రి మాజీ సమితి అధ్యక్షులు కాకాణి రమణారెడ్డి సమాధి వద్ద నివాళులర్పించి, మృతిచెందిన కుటుంబ పెద్దలను తలుచుకొని, శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహించారు.

మంత్రికి వైసీపీ నాయకుల సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మనుబోలు: వైసీపీ నాయకులు రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ రోజు మంత్రి తోడేరు ఇంటి వద్ద ఉండడంతో నాయకులు భారీ ఎత్తున తోడేరు చేరుకోవడం కనిపించింది. ఈ నేపథ్యంలో మనుబోలు నుండి వైసీపీ నాయకులు రెడ్డి సంఘ ఉపాధ్యక్షులు ముంగర రవీందర్ రెడ్డి, కాటంరెడ్డి రామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, కోసూరు కోటేశ్వర్ గౌడు, దాసరి ప్రభాకర్ గౌడ్, వెంకన్నపాలెం నుండి వల్లూరు హర్షవర్ధన్ రెడ్డి, కడివేటి కోటిరెడ్డి మంత్రిని కలుసు కున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వీళ్లంతా మంత్రితో పిచ్చాపాటి మాట్లాడు కోవడం విశేషం. ఎప్పుడు ప్రభుత్వ రాజకీయ కార్యక్రమాల్లో హడావుడిగా ఉండే మంత్రి ఇంటికి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సరదాగా సంతోషంగా మాట్లాడి పండుగను ఆనందించారు. మంత్రి ఇంటికి వచ్చిన నాయకులకు మురుకులు, లడ్డులు, నిప్పట్లు ఇచ్చారు.

కట్టువపల్లి ప్రజలందరికీ సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మనుబోలు: సంక్రాంతి సెలవుల సందర్భంలో ప్రతీ ఇల్లు పండగ వాతావరణంలో ఉన్న తరుణంలో, గ్రామంలో ఎలాంటి విషజ్వరాలు ప్రబలకుండా చేగువేరా ఫౌండేషన్ అధ్యక్షులు గుండాల ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతీ వీధిలో, ప్రతీ ఇంటి వద్ద బ్లీచింగ్, క్లోరినేషన్ ప్రక్రియను చేపటారు. ఈ కార్యక్రమంలో విషజ్వరాల పట్ల ప్రజలలో అవగాహనా సదస్సు చేపట్టారు. ప్రతీ ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేస్తూ, ప్రశాంతమైన పండగ వాతావరణం లో సంక్రాంతి, కనుమ పండగలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు.

నుడా చైర్మన్‌కి నగర డిప్యూటీ మేయర్ జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర - నెల్లూరు (కార్పొరేషన్): నెల్లూరు నగరంలోని నవాబు పేటలోని నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ స్వగృహంలో ముక్కాల ద్వారకానాథ్‌కు నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూపు కుమార్ యాదవ్, జిల్లా వైసీపీ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ గోగుల నాగరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లంపాటి జనార్దన్ రెడ్డి, వడ్లమూడి చంద్ర, జమ్మళ్ల కార్తిక్, కార్య కర్తలు పాల్గొన్నారు.

జొన్నవాడ ఆలయాన్ని దర్శించుకున్న నుడా చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, నెల్లూరు జిల్లా నుడా చైర్మన్ ముక్కాల ద్వారకా నాథ్ దంపతులు విచ్చేసి మల్లికార్జున స్వామి కామాక్షితాయిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు , కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు లక్ష్మీ గణపతి స్వామికి, మల్లికార్జున స్వామికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారిని శేషవస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందించారు.

జొన్నవాడ ఆలయంలో గోపూజ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ (యజ్ఞవాటిక) క్షేత్రం, కనుమ పండుగ పురస్కరించుకుని సోమవారం దేవస్థానం గోశాలలో గోపూజ నిర్వహించారు. గోమాతకి విశేష పూజలు చేసి పండ్లు , ప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు , కార్య నిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు టి. నందకుమార్ ఎక్స్ అఫిషియో సభ్యులు శశి శేఖర్ శర్మ, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సతీష్ రెడ్డితో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి భేటీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: కేంద్ర రక్షణ సాంకేతిక సలహాదారుడు గుండ్రా సతీష్ రెడ్డిని నెల్లూరు నగరంలోని ఆయన నివాసంలో సోమవారం ఉదయం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డిని శాలువా, పుష్ప గుచ్చంతో సత్కరించారు. అనంతరం పండగ శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి స్థానిక అంశాలను వారు చర్చించారు.

మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో కనుమ పూజలు

విశాలాంధ్ర - నెల్లూరు (కార్పొరేషన్):నెల్లూరు నగరం సిఆర్‌పి డొంకలో వేంచేసిన మహాలక్ష్మి అమ్మవారికి సంక్రాంతి సందర్భంగా కనుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత మహిళలకు ముగ్గుల పోటీలు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పిటి జగన్నాథం పద్మజ దంపతులు నిర్వహించారు. తదుపరి మధ్యాహ్నం ఆ ప్రాంత ప్రజలందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పిటి జగన్నాథం మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా తమ కుటుంబం ఈ ప్రాంత ప్రజలతో సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనందం కలిగిస్తోందన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మాచవోలు గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో పూజలు సంక్రాంతి ఉత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిటి విష్ణు తేజ, వెంకటేశ్వర్లు, హరికృష్ణ, జంగం వీరకుమార్ భక్తులు పాల్గొన్నారు.

నైట్ బీట్స్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నేరాల నిర్మూలనే ధ్యేయంగా విజిబుల్ పోలీసింగ్, గస్తీ స్వయంగా అర్ధరాత్రి వేళ కాలినడకన ఎస్పి విజయరావు తనిఖీ చేశారు. ఇతర పోలీసు అధికారులు, నెల్లూరు టౌన్ లో ఆర్టిసి బస్టాండ్ నుండి విఆర్‌సి , మత్తుకూరు బస్టాండ్, కూరగాయల మార్కెట్ నుండి ఆర్టిసి వరకు వేదాయపాలెం పరిధిలోని వైఎస్ఆర్ నగర్, చంద్రబాబు నగర్, శ్రామిక నగర్ లలో స్వయంగా నడిచి విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ నైట్ బీట్స్‌ను యస్.పి. తనిఖీ చేశారు. బీట్ సిబ్బంది, అధికారులతో చాయ్ తాగి, ఆయా పరిధిలోని బీట్ బుక్స్ పరిశీలించి, కిలోమీటర్లు నడుస్తూ అనుమానితులను ప్రశ్నిస్తూ, అక్కడి ప్రజలతో మాట్లాడుతూ పరిస్థితులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. రాత్రి పూట ప్రజల భద్రత, రక్షణకు జిల్లా వ్యాప్తంగా, శివారు ప్రాంతాల్లోనూ ముమ్మరంగా పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. రాత్రి పూట అక్రమ రవాణా అరికట్టేందుకు వాహనాలు తనిఖీ నిర్వహించాలని ఆదేశించారు. రాత్రి సమయాలలో అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి వేలి ముద్రలు సేకరించాలన్నారు. గస్తీ సమయంలో తాళాలు వేసిన ఇళ్లు, రైల్వే స్టేషన్, బస్టాండ్‌లు, ఆలయాలు, బ్యాంక్లు, ఎ.టి.యంలు, అన్ని ముఖ్యమైన కూడళ్లలో , నిర్మానుష్యమైన ప్రదేశాలు, గత నేర చరిత్ర గలిగిన పాత నేరస్తులు, రౌడీలు, సస్పెక్ట్‌లపై నిఘా ఉంచాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా సమాచారాన్ని ఎస్ఆర్‌వోకి వివరిస్తూ తదను గుణంగా సూచనలు స్వీకరించాలన్నారు. రాత్రి గస్తీ వేళలో ప్రయాణించే మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు రక్షణ, భరోసా కల్పిస్తూ, తోడ్పాటును అందించాలన్నారు. వాహనాలకి ఉన్న పోలీస్ సైరన్ లను మోగించుకుంటూ బీట్స్ తిరగాలని, ప్రతి బీట్ సిబ్బంది వద్ద విజిల్ కార్డ్, టార్చ్ లైట్ తప్పక ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. రాత్రి పూట గస్తీ నిర్వహించే పోలీస్ సిబ్బంది, అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖాపరమైన కఠినమైన చర్యలని తీసుకోవాలని ఆదేశించారు.

కోడి పందేల స్థావరంపై మెరుపు దాడి

విశాలాంధ్ర- కలువాయి :కలువాయి మండలంలోని కోటూరుపల్లి చెరువు ప్రాంతంలో కోడి పందేల స్థావరంపై కలువాయి ఎస్సై ప్రభాకర్ మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో 11 మంది పందెపు రాయుళ్లు, మూడు పందెం కోళ్ళు, రూ.7530 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు. ఈ దాడిలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండలం తిక్కవరంలో ఇనకుర్తి నాగార్జున జ్ఞాపకార్థం నిర్వహించిన రక్తదాన శిబిరంను ఎస్సై విశ్వనాథరెడ్డి ప్రారంభించారు. వైసిపి మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు యువతతో కలిసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్ర నారాయణస్వామి, పొంగూరు సుధాకర్, బత్తినసుధాకర్, బోయపాటినాగేశ్వరరావు, బోయపాటి రమేష్, గంగినేని విజయ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజన్ శోధన్ నగర్ లో సంక్రాంతి సందర్భంగా ఆదివారం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, మాజీ మేయర్ భాను శ్రీ స్థానిక కార్పొరేటర్ దాసరి అమృత దాసరి రాజేష్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా కోడిపందేలు

విశాలాంధ్ర- కొండాపురం: మండలం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడి పందేలను విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. చింతల్ దేవి తూర్పు యర్రబెల్లి గారిమేన పెంట, మర్రిగుంట, సాయి పేట, గ్రామ పంచాయతీలలో నిర్వాహకులు కోడి పందేలను నిర్వహిస్తున్నారు. కోడి పందేలు నిర్వహించేందుకు పెద్ద మొత్తంలో నగదును వసూలు చేసి పోలీస్ అధికారులకు ఇచ్చినట్లు సమాచారం. ఈ సమాచారం తెలుసుకొని కోడిపందేల శిబిరాల వద్దకు వెళ్లిన పాత్రికేయులపై నిర్వాహకులు దాడి చేసేందుకు కూడా వెనుకాడడం లేదు. పాత్రికేయులు పోలీసులకు సమాచారం ఇచ్చినా వారు స్పందించక పోవడంతో నిర్వా హకులు రెచ్చిపోతున్నారు. ఏం జరుగుతున్నా పట్టించుకోని పరిస్థితిలో పోలీసులు ఉండడం గమనార్హం. మండలంలో విమర్శలు వస్తున్నాయి. ఈ రెండు రోజుల్లోనే లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. కోడి పందేలు జరిగే స్థలంలోనే మూడు ముక్కలాట వంటి కార్యక్రమాలను కూడా నిర్వాహకుల నిర్వహించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసు ఉన్నతాధి కారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రంగనాథుని దర్శించుకున్న గుంటూరు డిఐజి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ప్రసిద్ధి పొందిన నెల్లూరు తల్పగిరి రంగనాథ స్వామి వారిని ఆదివారం గుంటూరు డిఐజి రాజశేఖర్ బాబు ఆయన కుటుంబ సభ్యులు దర్శించు కున్నారు. వారిని కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు , ఆలయ చైర్మెన్ ఇలపాక శివ కుమార్ ఆచారి ఆహ్వానించి శ్రీ స్వామి వారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదములు అందించారు.

రంగనాథుడి ఆలయంలో మకర సంక్రాంతి పూజలు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం మకర సంక్రాంతి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 4.30 కు పేట ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమమునకు ఆలయ ఈఓ డబ్బుగుంట వెంకటేశ్వర్లు , ఆలయ చైర్మెన్ ఇలపాక శివకుమార్ ఆచారి , ధర్మకర్తల మండలి సభ్యులు మిరియాల శివకామి , గుత్తి రమాదేవి , చందులూరు రమేష్ , తుమ్మగుంట శేషయ్య , గండ వరపు శ్రీహరి రెడ్డి , టి.వి.నరసింహాచార్యులు , కె.జగన్నాథాచార్యులు, ఎక్స్-అఫీషియో మెంబర్, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పోతుకొండ అంకళమ్మ క్యాలెండర్ అవిష్కరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని వేపినాపి సమీ పంలో కొండపై వెలసిన శ్రీ పోతు కొండ అంకళమ్మ తల్లి దేవస్థానంలో సంక్రాంతి కనుమ పండుగ వేడుకలను ధర్మకర్తలు, కార్యా నిర్వాహకులు పాపకన్నువారు కుటుంబాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా పోతుకొండ అంకళ్ళమ్మ క్యాలెండర్ ను సోమవారం పాప కన్ను వారి కుటుంబ సభ్యులు బ్రదర్స్ 2023 క్యాలెండర్ ఆవిష్కరించారు.

మా భూమి పై దౌర్జన్యం చేస్తున్నారు..

ఎస్ఐకి బాధితుల ఫిర్యాదు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం పంగిలి గ్రామ నివాసి దేవళ్ల అంకయ్య భార్య దేవళ్ల గౌరి కొన్ని సంవత్సరాలుగా తమ కుటుంబ సభ్యులు అనుభవం లో వున్న 5 సెంట్ల భూమిని ఆక్ర మించేందుకు దౌర్జన్యం చేస్తున్నారని రాపూరు మండలం లోని పంగిలి గ్రామ స్థానికులు దేవళ్ల అంకయ్య భార్య దేవళ్ల గౌరి రాపూరు ఎస్ఐ క్రాంతి కుమార్ కి ఫిర్యాదు చేశారని మీడియాకు దేవళ్లగౌరి తెలుపుతూ పంగిలి గ్రామ బిసి కాలనీ పరిధిలోని వడ్డెర కులానికి చెందిన తమ కుటుంబ వారసత్వంగా 36 సంవత్సరాల క్రితం ప్రభుత్వం మంజూరు చేసిన ఒక కాలనీ ఇల్లు ఉందని. తమతో కలిపి మరో 29 కుటుంబాల వారికి ఇళ్లు మంజూరు చేసి నిర్మించి ఇచ్చారన్నారు. ఈ ఇళ్లకు చుట్టూ పట్టా భూములు ఉన్నా యని, మధ్యలో ఇళ్లు ఉన్నందున ఇళ్లను ఆనుకొని ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ భూ ములను ప్రతి కుటుంబం వారి వారి పరిధిలో ఉన్న భూములని 05 సెంట్లు నుండి 50 సెంట్లు వరకు ఆ క్రమించు కొని అవసరానికి సరి పడా వాడుకొని మిగిలింది వారి ఆధీనంలో ఉంచుకొన్నారన్నారు. ఇందులో భాగంగా తమ ఆధీనంలో కూడా కొంత భూమి వుందని, కాని తమ కాలనీకి చెందిన దేవళ్ళసుబ్బరాయుడు, దేవళ్ళ చిన్నయ్య, తంబిసెట్టి వెంకటరాజు, తిరుపతి శేషాద్రి, వల్లేపు పెంచలయ్య, తిరుపతి నరసమ్మ అను వారు వారికి ఉన్న భూములను వారి అవసరాలకు సరిపడా వాడుకొని మిగిలిన భూములను కూడా వారి ఆధీనంలో ఉంచుకొని తమ ఆధీనంలో ఉన్న కొద్దిపాటి భూమిని దౌర్జన్యంగా ఆక్రమించు కోవడానికి ప్రయత్నిస్తూ నానా దుర్భాషలాడుతు వున్నా రని తమపై దాడికి వస్తున్నారని,వారి పై తగు చర్యలు తీసు కోవాలని రాపూరు ఎస్ఐ క్రాంతి కుమార్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు.

రాపూరు సిఐ బదిలీ

ఇన్‌చార్జ్ సీఐగా రవి నాయక్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లో పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పడి మొదటి సిఐగా నాగమల్లేశ్వరావు బాధ్యతలు చేపట్టి నూతన సిఐ కార్యాలయం కూడా ఇటీవలె ప్రారంభించారు. నాగమల్లేశ్వరావు బదిలీ అయి రాపూరు ఇన్‌చార్జ్ సీఐగా సంగం సీఐ రవి నాయక్ బాధ్యతలు చేపట్టామన్నారు.

పెంచల కోన

శాశ్వత అన్న దానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన లో స్వయం భువు శ్రీపెనుశిల లక్ష్మినరసింహ స్వామి దేవ స్థానం లోని శాశ్వత అన్న దానంకు కడప జిల్లా బద్వేలి వాస్తవ్యులు పోట్టేళ్ళ సుబ్రమణ్యం-ఉమాదేవి ఒక లక్ష రూపాయలు ఆలయ ప్రాంగణంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారికి ఆలయ అర్చకుల ద్వారా అందించారు.

జొన్నవాడ ఆలయాన్ని దర్శించుకున్న సతీష్‌రెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు: మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు జి సతీష్ రెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆదివారం సాయంత్రం జొన్నవాడ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు దేవస్థాన కార్య నిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు అతిథులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. లక్ష్మీ గణపతి స్వామికి, మల్లికార్జున స్వామికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, కామాక్షితాయి అమ్మవారికి సహస్ర నామార్చన పూజలు చేయించారు. దేవస్థాన చైర్మన్ కార్యనిర్వహణాధికారి అతిథు లకు, అమ్మవారికి అలంకరించిన వస్త్రా లు బహుకరించి, తీర్థ ప్రసాదాల అందజేశారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వ చనం అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం సబ్‌ఇన్‌స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవకే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్

విశాలాంధ్ర- జలదంకి: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడానికే కాకర్ల ట్రస్ట్ ప్రారంభించామని ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ స్పష్టం చేశారు. మకర సంక్రాంతి సందర్భంగా లింగరాజు అగ్రహారం గ్రామంలో ఆదివారం మన ఊరు పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకర్ల ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మన ఊరు పిలుస్తోంది అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గాలి శ్రీనివాసులు అందరికీ ఆదర్శనీయులన్నారు. విద్యార్థి దశలోనే గ్రామస్తులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి గ్రామఅభివృద్ధి పనులు నిర్వహించిన వైనాన్ని గుర్తు చేశారు. రక్త సహాయ శిబిరాన్ని ప్రారంభించి రెడ్ క్రాస్ సంస్థద్వారా యువకుల నుంచి రక్తాన్ని సేకరించారు. కాకర్ల చారిటబుల్ ట్రస్టులో ఇప్పటికే 500 మంది రైతన్నలు తమ పేర్లు నమోదు చేసుకున్నారని, వారందరికీ ట్రస్టు ద్వారా వ్యవసాయ పరికరాలు అందజేసేందుకు సన్నాహాలు ప్రారంభించామన్నారు. ట్రస్ట్ ద్వారా వ్యవసాయ రంగానికే కాక యువత ఉపాధి పొందేందుకు అవసరమైన మెలకువలు నేర్పించేందుకు పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మురళి, మాజీ జెడ్పిటిసి యనమల శ్రీనివాసులు, కొర్రపాటి రామారావు, మన ఊరు పిలుస్తోంది ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

లింగరాజు అగ్రహారం పంచాయతీ పరిధిలోని తాగేటివారి పాలెంలో అగ్ని ప్రమా దంలో ఇల్లు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన పరుసు కిషోర్ కుటుం బానికి 25వేల ఆర్థిక సాయం అందజేసి కాకర్ల సురేష్ తమ మానవ త్వాన్ని చాటుకున్నారు. ఈయన వెంట కొర్రపాటి రామారావు, గాలి శ్రీనివాసులు, బెల్లం మధు, కేశవ ప్రసాద్, కొర్రపాటి ప్రమోద్, గాలి మధు, దావులూరి మధు, మహేశ్వరరావు, చంద్ర, మహేంద్ర పాల్గొన్నారు.

పద్మ అవార్డు నామినీకి సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలో ప్రముఖ సాహితీ వేత్త , షాన్మాతుర శతకం, గీతా సుధా లహరి, తెలుగు రైతు బిడ్డ పుస్తకాల రచయిత అగస్త్య రెడ్డి వెంకురెడ్డిని దువ్వూరు రామిరెడ్డి విజ్ఞాన సమితి పద్మా అవార్డుకు నామినేషన్ భారత ప్రభుత్వానికి అందించారు. సంక్రాంతి సందర్భంగా ఆయన ఇష్ట దైవమైన నెల్లూరు నగర గాంధీ బొమ్మ వద్దనున్న సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో స్వామి వారికి అర్చనలు నిర్వహించి , అగస్త్యరెడ్డి వెంకురెడ్డికి స్వామి వారి ప్రసాదా లు అందించి సంక్రాంతి శుభాకాంక్షలతో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వూరు రామిరెడ్డి విజ్ఞానసమితి కార్యదర్శి బి సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో పలువురి పద్మా అవార్డులు నామినేషన్లు భారత ప్రభుత్వానికి అందించామని సంక్రాంతి సందర్భంగా ఆగస్త్య రెడ్డి వెంకురెడ్డి ని సాహిత్య విభాగం నుంచి పద్మ భూషణ్ అవార్డు రావాలని సుబ్రహ్మణ్య స్వామిని ప్రార్థించి వారి ఇంటి వద్ద ప్రసాదాలు అభినందనలు శుభాకాంక్షలు తెలిపా మన్నారు.

బ్రాహ్మణక్రాకలో ఎద్దుల బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర- జలదంకి: సంక్రాంతి పండుగ సందర్భంగా బ్రాహ్మణక్రాక గ్రామంలో ఆదివారం బ్రాహ్మణక్రాక యూత్ ఆధ్వర్యంలో ఎద్దుల బండలాగుడు పోటీలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించగా వైయస్సార్ కడప జిల్లా ఎద్దులు తమ సత్తాను చాటాయి. కడప జిల్లాలోని ఖాదరబాద్ కు చెందిన నాగ సుబ్బారెడ్డి ఎద్దులు మొదటి స్థానంలో విజేతగా నిలువగా, బ్రాహ్మణక్రాక గ్రామానికి చెందిన జిలుమూడి బ్రదర్స్ 45 వేల రూపాయల బహుమతిని అందజేశారు. అదే జిల్లాకు చెందిన పెనుమాల శివకృష్ణ యాదవ్ ఎద్దులు స్థానంలో విజేతలుగా నిలవగా ఇందూరి బ్రదర్స్ 35 వేల రూపాయలు బహుమతిగా అందజేశారు. కడప జిల్లాకు చెందిన సంగటి శృతిప్రియ ఎద్దులు మూడో స్థానంలో విజేతలు కాగా, వేలమూరి రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి మనవళ్లు ఇరవై ఐదువేల రూపాయల బహుమతిని అందజేశారు. నాలుగవ స్థానంలో ములే భయ్యపరెడ్డి కి 15వేల రూపాయలను పున్నం రోసిరెడ్డి అందజేశారు. ఐదవ స్థానంలో నిలిచిన వెంకటేశ్వర శర్మకు దేవరపల్లి కొండారెడ్డి పదివేల రూపాయలను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఎద్దుల జతకు కన్సోలేషన్ బహుమతిగా ఐదువేల రూపాయల నగదును అందజేయడం జరిగింది. రాష్ట్ర స్థాయి ఎద్దుల పోటీలు కావడం, బ్రాహ్మణక్రాక శివాలయం ప్రాంతంలో ఈ పోటీ నిర్వహించగా పలు జిల్లాల నుంచి పోటీలో తిలకించేందుకు వచ్చిన ప్రజలతో బ్రాహ్మణక్రాకలో సందడి వాతావరణం నెలకొంది. సంక్రాంతి సందర్భంగా పలు ప్రాంతాలలో ఉద్యోగాలు చేసుకుంటున్నా వారంతా స్వగ్రామాని (బ్రాహ్మణక్రాక)కి రావడం ఒక కళ అయితే, ఎద్దుల పోటీలను తిలకించేందుకు వచ్చిన వారంతా బ్రాహ్మణక్రాకకు చేరుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

అరాచకాలపై ప్రజా సంఘాలతో కమిటీ వేయిద్దాం

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అరాచకాలపై ప్రజా సంఘాలతో కమిటీ వేయిద్దామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. 'మీరు జీతాలు ప్రజల డబ్బుతో తీసుకుంటున్నారా..లేదంటే కాకాణి ఇస్తున్నాడా?' అని ప్రశ్నించారు. అనపై ఇప్పటికే ఎనిమిది అక్రమ కేసులు బనాయించారు..ఇంకా కావాలంటే పెట్టుకోండి..ప్రజల కోసం లాఠీ దెబ్బలైనా తింటా..జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధమే అని, పోలీసు అసోసియేషన్ నేతలు స్పందించాలి..వాస్తవాలను పరిశీలించాలి...తప్పు మావైపు ఉంటే క్షమాపణలు చెప్పేందుకు సిద్ధం అన్నారు. జిల్లాలో జరుగుతున్న పోలీస్ అరాచకాలపై రాజకీయాలకు అతీతంగా మీరు కోరిన ప్రజా సంఘాలతో కమిటీ వేయిద్దాం....వాస్తవాలను నిగ్గుతేలుద్దాం.. అన్నారు. జిల్లాలో ప్రజలను రక్షించాల్సిన పోలీసుల్లో కొందరు హద్దుమీరి ప్రవర్తిస్తున్నారు..స్నేహితులుగా మెలగాల్సిన వారు శత్రువులుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో వరుసగా జరుగుతున్న ఘటనలపై దృష్టి సారించాలని పోలీసు అసోసియేషన్ ప్రతినిధులను కోరుతున్నానన్నారు. పోలీసుల్లో కొందరు తప్పులు చేస్తున్నా అసోసియేషన్ నేతలు స్పందించకుంటే ప్రజలకు అన్యాయం జరుగుతుందని, వెంకటాచలంలో యనమల రాజేంద్ర అనే యువకుడు తన సహచరులతో కలిసి టీడీపీలో చేరాడు. సీఐ గంగాధర్ మొదట రాజేంద్రను పిలిపించి వైసీపీలో నుంచి బయటకు వెళ్లవద్దని బెదిరించాడు.. వినకపోయే సరికి అతడిపై రకరకాల ఆంక్షలుపెట్టాడన్నారు. నిరాడంబరంగా వెంకటాచలంలోని పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసుకున్న కార్యక్రమానికి వస్తున్న కార్యకర్తలను సీఐ గంగాధర్ అడుగడుగునా అడ్డుతగిలారు..మోటారు సైకిళ్ల తాళాలు లాగేసుకోవడంతో పాటు కొందరిపై చేయి చేసుకున్నారు.. వెంకటాచలంలో వైసీపీ వారినే వైసీపీలో చేర్చుకుంటూ ర్యాలీ నిర్వహించి టపాసులు కాలుస్తుంటే పోలీసులు కాపలా కాస్తున్నారన్నారు. టీడీపీ కార్యకర్తలనేమో బూతులు తిడుతూ కొట్టిన సీఐ గంగాధర్ వైసీపీ కార్యకర్తలకేమో కాపాలా కాసుకుంటు న్నాడన్నారు. మొన్న మత్స్యకారేతర ప్యాకేజీకి సంబంధించి ముత్తుకూరు తహశీల్దారు కార్యాలయానికి వెళితే వందల మంది పోలీసులు మోహరిస్తారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రత్యేకంగా కాకాణి సీఆర్పీసీ నడుస్తోందా..జీతాలు ప్రజల డబ్బుతో తీసుకుంటున్నారా? అని ప్రశ్నించారు. కాకాణి ఇస్తున్నాడానా మీద ఇప్పటికేఅనేక అక్రమ కేసులు బనాయించారు..కావాలంటే ఇంకా పెట్టుకోండి..ప్రజల కోసం లాఠీ దెబ్బలు తినడంతో పాటు జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నాను టీడీపీ కార్యకర్తల జోలికొస్తే మాత్రం వీరసింహారెడ్డి సినిమా చూపిస్తా అన్నారు. 'పోలీసులు మూడున్నరేళ్లుగా చేసిన దారుణాలపై చార్జిషీటు విడుదల చేస్తా, వైసీపీ నేతలు ఏమి చెబితే అది చేసేందుకు ఆ పోలీసులకు సిగ్గులేదా? జిల్లా పోలీసుల్లో నిజాయతీగా పనిచేసే అధికారు లున్నారు... వ్యక్తిత్వంతో అంకిత భావంతో విధులు నిర్వర్తించేవారున్నారు. మీరంతా ఆలోచించాలి. ఖాకీ చొక్కాకు ఎవరు చెడ్డపేరు తెస్తున్నారో చర్చించుకోవాలని' అని అన్నారు.

కుల మతాలకు అతీతంగా ఒకరి పండుగలో మరొకరు భాగస్వాములు కావాలి

- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కుల మతాలకు అతీతంగా ఒకరి పండుగలో మరొకరు భాగస్వామ్యం కావాలని నెల్లూరు: పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజక వర్గ పరిధిలోని రామకోటయ్య నగర్, శివాజీ నగర్ లో టీడీపీ నేత అల్లాబక్షు ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహిం చారు. పెద్ద సంఖ్యలో మహిళలు పోటీలకు హాజరై రంగ వల్లులను తీర్చి దిద్దారు. టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షు డు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి అబ్దుల్ అజీజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గెలు పొందిన వారికి మొదటి బహుమతిగా గ్రైండర్‌ను ద్వితీయ బహుమతిగా వెండి కుంకుమ భరణంను తృతీయ బహుమతిగా మిక్సీ లను అందజేశారు. అనంతరం మహిళలు అబ్దుల్ అజీజ్ దృష్టికి స్థానిక సమస్యలను తీసుకుని వచ్చారు. తమకు రహదారి అధ్వానంగా ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రస్తుత పాలకులు ఓట్ల కోసం వస్తున్నారని తర్వాత తమ సమస్యను పరిష్కరించడం లేదని వారు తెలిపారు. దీంతో స్పందించిన అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టిడిపి హయంలోనే ఈ ప్రాంతంలో సైడ్ కాలవలు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. రోడ్ ల స్థితి గురించి మునిసిపల్ కమిషనర్ తో మాట్లాడుతానని రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలిచిన వెంటనే ఈ ప్రాంతంలో సిమెంట్ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత దేశం గొప్పతనమని దీన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత సామాజిక వేత్తలపై రాజకీయ నాయకులపై రాజకీయ పార్టీలపై ఉందని అన్నారు. ప్రాంతా లకు కులాలకు మధ్య గొడవలు పెట్టే దుర్భర మైన పరిస్థితుల్లో మన సమాజం ఉందని అలా కాకుండా, కుల మతాలక తీతంగా ఒకరి పండుగలో మరొకరు భాగస్వాములు కావాలని తెలిపారు. మహిళలను అన్నదాతలను రక్షించాలని ముగ్గులు వేశారని ఎవరో చెప్తే వారు అలా వేయలేదని, ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారు ఆ ముగ్గులను వేశారని తెలిపారు. ప్రజలను గొంతు విప్పనిస్తే వారి భావాలు అర్థమవుతాయని కానీ ప్రస్తుత పరిస్థితులు అలా లేవని, సామాన్య ప్రజలకు కూడా భావ ప్రకటన స్వేచ్ఛ కరువైందని అన్నారు.ముగ్గుల పోటీల కార్యక్రమంలో రాజకీయాల గురించి మాట్లాడాలని రాలేదని, వారు వేసిన ముగ్గులు చూసి మాట్లాడాల్సి వచ్చిందన్నారు. విజేతలను తాను నిర్ణయించలేదని, తెలుగు మహిళా నాయకులు నిర్ణయించారని, తన దృష్టిలో పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేత లేనని‌అన్నారు.ఈ కార్యక్రమంలో కప్పిర శ్రీనివాసులు, సాబీర్ ఖాన్, రేవతి, మహేష్, ప్రసాద్ నాయుడు, సుమతి, ఆషిక్, సర్తాజ్, షన్ముగం, కమాలుద్దిన్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.